# తెప్ప వోలె చంద్రబింబం

(చిత్తరంజన్ గారు ఆకాశవాణి)

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

తెప్పవోలే చంద్ర బింబం
తేలిపోతూ వుంది నింగిని
అందులో నా ముద్దుల ప్రేయసి వుందికాబోలూ,
ప్రేయసి వుందికాబోలూ

1.లేత చిరునవ్వెందుకో
సిగలోన వెన్నెల మల్లెలెందుకో
చేతి సైగలు చెసి నన్నటు
చేర రమ్మను టెందుకో
యెందుకో , యెందుకో (తెప్పవోలె)

2.గడ్డిపువ్వుని నన్ను ప్రేయసి

గాలి తరగల తేలిపోతూ

కళ్ళల్లో అద్దాల మెరుపులు

చల్లి కలసెద వెందుకో

యెందుకో, యెందుకో (తెప్పవోలె)

3.ముత్యములు రత్నాలు ఏరుతో

చిత్రమౌ  నా మబ్బు కడలిని

అర్ధ చంద్రుని దోనెలోనే

ఆడుకుంటావెందుకో

యెందుకో, యెందుకో

తెప్పవోలే చంద్ర బింబం

తేలిపోతూ వుంది నింగిని

అందులో నా ముద్దుల ప్రేయసి వుందికాబోలూ,

ప్రేయసి వుందికాబోలూ